# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 1, అక్టోబర్ 2025




## కాసిపేట గని మేనేజర్‌ని కలిసిన ఏరియా గిరిజన సంక్షేమ సంఘం కమిటీ

**కాసిపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మందమర్రి ఏరియా ఉద్యోగుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ 7856/2001 ఆధ్వర్యంలో కాసిపేట్ 1 ఇంక్లైన్ మేనేజర్ సతీష్‌ని మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చమ్, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. కాసిపేట1 ఇంక్లైన్‌లో ఉన్న ఎస్టి ఉద్యోగుల సమస్యలు, *మిగతా 2లో..*

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి



### * జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్‌లతో కలిసి ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నికల నిర్వహణపై అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 15 జెడ్పిటిసి, 127 ఎంపిటిసి స్థానాలు, 335 గ్రామపంచాయతీ, 2874 వార్డు సభ్యుల స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కార్యచరణ విడుదల చేసిందని, ఎన్నికలను జిల్లాలో 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 8 మండలాలు, 2వ విడతలో 7 మండలాలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జిల్లాలో 3 విడతలుగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ఓటింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని, ఉపసర్పంచ్ ఎన్నిక అదే రోజు జరుగుతుందని తెలిపారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల ఓటింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి 2 అంచలుగా పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని, సభలు, సమావేశాల కొరకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఇన్సెంటివ్ చెల్లించాలి

**రెబ్బెన, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

సింగరేణిలో అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం ప్రకటించిన 5500 దసరా ఇన్సెంటివ్ ను తక్షణమే చెల్లించాలని, ఇన్సెంటివ్ చెల్లింపులో ఏర్పడిన సమస్యను యాజమాన్యం పరిష్కరించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గోలేట్ బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయుళ్ల నరసయ్య డిమాండ్ చేశారు.సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం గోలేటిలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం పర్మనెంట్,కాంట్రాక్టు కార్మికులను విభజించి పాలించడం సరైనది కాదని అన్నారు. ఒకే కుటుంబం,ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అని చెప్పి యాజమాన్యం ఆచరణలో మాత్రం కాంట్రాక్టు పర్మనెంట్ అంటూ అని విభజించి పాలించడం సరైనది కాదని అన్నారు. సింగరేణిలో పర్మనెంట్ కార్మికులకు లాభాల వాటా సోమవారం నాడు యాజమాన్యం చెల్లించినదని అదే రోజు కాంట్రాక్ట్ కార్మికులకు *మిగతా 2లో..*



## స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి

### * మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో స్వేచ్ఛాయితంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా ఎన్నికల అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు 2 విడతలలో, సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు 3 విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 24 గంటలలో ప్రభుత్వ కార్యాలయాలలో, 48 గంటలలో పబ్లిక్ ప్లేసెస్‌లలో, 72 గంటలలో పూర్తిగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సంబంధిత అంశాలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు *మిగతా 2లో..*



### ఉత్పత్తితో పాటు నాణ్యత పెంపుదలకు

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### * మందమర్రి సింగరేణి ఏరియా సెప్టెంబర్ ఉత్పత్తి వివరాలను తెలిపిన జనరల్ మేనేజర్ రాధాకృష్ణ

**మందమర్రి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఏరియాలో 2025 సెప్టెంబర్ నెలలో ఉత్పత్తి ఉత్పాదకత, సంక్షేమ కార్యక్రమాల గురించి వాటి వివరాలను మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జనరల్ మేనేజర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మందమర్రి జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, మందమర్రి ఏరియా సింగరేణి ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి మాత్రమే సాధించి 60 శాతం నమోదు అయిందని అన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ గనులలో ఉద్యోగుల గైహాజరు వలన ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి యూనియన్ నాయకులతో కలిసి ముందుకు వెళుతున్నట్లు, రాబోవు నెలల్లో అండర్ గ్రౌండ్ గనుల్లో హాజరు శాతాన్ని పెంచి, రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గైహాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి *మిగతా 2లో..*



# నోడల్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని



తెలిపారు. మండల స్థాయిలో మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సభలు, సమావేశాల కొరకు అనుమతి జారీ చేయడం జరుగుతుందని, సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించినట్లయితే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని తెలిపారు. సరైన అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫ్లయింగ్ సర్వేయలెన్సు టీం, స్టాటిస్టిక్ సర్వేయలెన్సు టీం, వీడియో సర్వేయలెన్సు టీం లలో ఒక ఇంజనీర్, ఒక పోలీసు శాఖ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్, ఫిర్యాదులు పరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖలో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్**

**కెరమెరి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలో అటవీశాఖ రేంజ్ పరిధిలో అటవీశాఖలో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు అన్నారు. మంగళవారం ఎఫ్ఆర్‌వో మజరుద్దీన్‌కు వినతి పత్రం అందించారు. మజారుద్దీన్ సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులకు నివేదిక పంపించి ఆదివాసీలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి

**- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మంగళవారం పెంచికల్‌పేట్ మండలంలోని జిల్లెడ గ్రామానికి చెందిన యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ యువకులు బీజేపి పార్టీలో చేరడం సంతోషకరమని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 5న జరిగే సిఐటియు కార్మిక బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిఐటియు కార్మిక బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై చర్చించేందుకు అక్టోబర్ 5న కాగజ్నగర్‌లోని వినయ్ గార్డెన్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కృష్ణమాచారి, మోరేష్, నగేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరు మృతి

**కెరమెరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



చేతికి వచ్చిన పంట అడవి పందుల పాలవడంతో జీవితంపై విరక్తి చెందిన చౌహాన్ అరవింద్ అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కెరమెరి ఎస్సై మధుకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన ఎస్సై వివరాల ప్రకారం.. అరవింద్‌కు కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామ శివారులో 10 ఎకరాల భూమి ఉండడంతో అందులో పత్తి పంట సాగు వేశాడు. పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందులు పంటను నాశనం చేశాయి. దీంతో పెట్టిన పెట్టుబడి రాదని మనస్థాపానికి గురైన రైతు జీవితంపై విరక్తి చెంది పత్తి చేనులో పురుగుల మందు సేవించాడు. అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ నరేష్ కు ఫోన్ ద్వారా తెలపడంతో అరవింద్‌ను ఇంటి వద్దకు బైక్ ద్వారా తీసుకురావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే అరవింద్ మరణించినట్లు తెలిపారు. తండ్రి చౌహాన్ గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చిట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో 19 మంది హాజరు కాగా వారిలో 6 మందికి శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలందురు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.



# ప్రిసైడింగ్ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడినందున ఎన్నికల కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, శిక్షణ నోడల్ అధికారి శంకర్‌లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్ల గుర్తింపు పరిశీలన, బ్యాలెట్ పేపర్ జారీ, వేలుపై సిరాచుక్క, ప్రిసైడింగ్ అధికారి డైరీ, బ్యాలెట్ అకౌంట్ నిర్వహణ, చాలెంజ్, టెండర్ ఓట్ల జారీ విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య ఉద్యోగుల సేవలు కీలకం

## - శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్



**నస్పూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రజలు రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య ఉద్యోగులు అందించే సేవలు కీలకమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్.కె 8 డిస్పెన్సరీలో డిప్యూటీ సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఉద్యోగులకు, శ్రీరాంపూర్ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఉద్యోగులు సుమారు 50 మందికి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ్య ఉద్యోగులకు గ్లౌజులు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య ఉద్యోగులకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని, ప్రధానమంత్రి ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వచ్ఛ భారత్ కు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, డాక్టర్ మురళీధర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి, డాక్టర్ సాయి నికిత, డిస్పెన్సరీ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రమణ, గుర్తింపు సంఘం నాయకులు ఎం. కొమురయ్య, బద్రి బుచ్చయ్య, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్

**వేమనపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

గంగామాత నవరాత్రులను పురస్కరించుకొని వేమనపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బెస్తవాడలో కబడ్డీ టోర్నమెంట్‌ను శుక్ర, శనివారాలలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు 15వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 7500 రూపాయిల బహుమతులు అందజేయనున్నారు. ఎంట్రీ ఫీ రూ.500, పూర్తి వివరాల కోసం 9640867179, 7036761081 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమం దృష్ట్యా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఈ క్రమంలో పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, సంబంధిత గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకి గ్రామస్తుల సన్మానం

**సారంగాపూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



మండలంలోని అడెల్లి మహా పోచమ్మ దేవస్థానంలోఆధ్వర్యంలో నిర్వహించిన గంగ నీళ్ల జాతర విజయవంతంగా పూర్తయింది. జాతరను సమర్థవంతంగా నిర్వహించినందుకు మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్‌ను అడెల్లి అమ్మవారి విగ్రహాల సైన్యం సభ్యులు, అడెల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, వెంకీ, లక్షుుుుు్మణ్, నరేష్, శ్రీను, సాయన్న, సాయి, రవి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాలలో భాగంగా భోనాలు

**సారంగాపూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



మండలం లోనికొట్ల (బి) గ్రామంలో 9 దుర్గామాతలు దర్శన మిస్తున్నాయి. దసరా నవరాత్రులలో ఏ గ్రామంలోనైనా రెండు లేదా మూడు దుర్గామాతలను ప్రతిష్టిస్తారు. కానీ దీనికి భిన్నంగా మండలం ఈ గ్రామంలో అన్ని వీధులలో కలిపి ఏకంగా తొమ్మిది దుర్గమాతలను నిలుపుకొని భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. దాదాపు భక్తులందరూ అమ్మవారి మాలధారణ వేసుకొని విగ్రహాల దగ్గర అన్నదానము మరియు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలా అమ్మవారి సేవలో పాల్గొనడం ద్వారా సంవత్సరం అంతట మానసిక ఉల్లాసం సుఖ సంతోషాలు, లభిస్తాయి భక్తులు నమ్మకం. ఈరోజుమంగళవారం 9వ రోజు అయినందున గ్రామంలో గల అన్ని మాతల పూజ చేసుకొని అనంతరం నవరాత్రులలో భాగంగా గ్రామదేవతలను బోనలు సమర్పించారు, తరువాత పాద యాత్ర తో అడెల్లి పోచమ్మ దేవాలయనికి వెళ్లి దర్శించు కొన్నారు. ఈ ఈ విధంగా చేయడం కొన్ని సంవత్సరాలుగా మాకు ఆనవాయితీ ఉంది మాకు, మా గ్రామానికి మంచి జరుగుతుందని, పంటలు బాగా పండుతాయి మా పశు సంపద పెరుగుతుందనే నమ్మకంతో మేము ఈ వేడుకలు చేసుకుంటున్నాం. మండలం కేంద్రంలో బతుకమ్మ అడి మాల ధార సాములు గ్రామ దేవతలను, అడెల్లి పోచమ్మకు బోనలు వేసినారు, దని గ్రామ లోని మాల ధార స్వాములు పాద యాత్రతో గండి రామన్న దగ్గరలో గల నంది గుండం దుర్గ మాతను సందర్శించుకొని తమ మొక్కులు చెలించుకొన్నారు. దీనిలో అనేక మంది మాత భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగి కుమార్తె గ్రూప్ I ఉద్యోగం సాధించడం అభినందనీయం

### - శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్

**నస్పూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చుంచు పోషం కుమార్తె చుంచు సాయి శ్రీజ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపిక కావడం అభినందనీయమని శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలో చుంచు సాయి శ్రీజను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగుల పిల్లలు పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి వెళ్లడం హర్షణీయమని, సింగరేణి ఉద్యోగుల పిల్లలు చుంచు సాయి శ్రీజను ఆదర్శంగా తీసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎంలు ఎస్. అనిల్ కుమార్, రాజన్న, క్వాలిటీ మేనేజర్ కే. వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పీవో పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో నాయకుల చేరిక

**పెంచికల్‌పేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలం ఎల్లూర్ గ్రామానికి చెందిన జాడి వనిత సంతోష్ పలువురు నాయకులతో కలిసి మంగళవారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో నాయకులు సముద్రల రాజన్న సదాశివ్ ఆశన్న ఇలియాస్ శంకర్ గౌడ్ ఉస్మాన్ నారాయణ అతబేగ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

**పెంచికల్‌పేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలం బొంబాయిగూడా గ్రామానికి చెందిన నాలుగు నిరుపేద కుటుంబాలకు మంగళవారం సామాజిక కార్యకర్త చాపిడి ప్రకాష్ అతని తండ్రి పెంటయ్య జ్ఞాపకార్థం క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం అందించడం వలన వారి జీవనానికి తోడ్పాటుగా ఉంటుందని అన్నారు ఆయనను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు గుండయ్య ఆనంద్ ప్రసన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి

### - ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**

పేకాట స్థావరంపై దాడిచేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బారెగుడా గ్రామ శివారులో అక్రమంగా పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడి చేయగా పాకాట ఆడుతున్న ఏడుగురు పట్టుబడ్డట్లు తెలిపారు.ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి పేకాటకు ఉపయోగించిన వస్తువులు, డబ్బును స్వాధీనట్లు తెలిపారు. ఈ మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నామని ఎస్సై సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలను సహించేది లేదని సామాజిక క్రమశిక్షణకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో ఎస్సై వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

